# బలహీన మనస్తత్వం నుంచి బయటకు రావాలి



మెయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 01 డిసెంబరు, 2025 | పేజీలు :06

## విద్యుత్తు కార్మిక బిడ్డగా

# కలను నేరవేర్చా!







800 మె.వా. పవర్ ప్లాంటు ఏర్పాటుపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ఇక రామగుండంలో చీకట్లు దూరమై వెలుగులు రానున్నాయి

అభివృద్ధి కావాలంటే కూల్చివేతలు తప్పవు: నేను బాధపడ్తున్నా

ఎమ్మెల్యే మక్కన్‌సింగ్‌కు రామగుండంలో ప్రజా అభినందనలు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** దేవుళ్ల రూపంలో రామగుండానికి వరాలు ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబులతోపాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ తెలిపారు. ఆదివారం సాయంత్రం రామగుండంలో నూతన విద్యుత్తు ప్రాజెక్టులకు ఆమోదం లభించడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గోదావరిఖని, హనుమన్ జంక్షన్ మీదుగా రామగుండంలోని అంబేద్కర్‌చౌక్ వరకు చేపట్టిన ఈ ర్యాలీలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్‌కు పార్టీ శ్రేణులు, ప్రజలు, జెన్‌కో కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం రాత్రి అంబేద్కర్ చౌక్ వద్ద జరిగిన బహిరంగసభలో ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ పాల్గొని మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన రోజు నుంచి నిరంతరం రామగుండంలో నూతన విద్యుత్తు ప్లాంటు నెలకొల్పేందుకు తీవ్రంగా కృషి చేశానని ఎట్టకేలకూ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలుపడంతో సంతోషం వ్యక్తం చేశారు. తన తండ్రి ఠాకూర్ కిషన్‌సింగ్ ఇక్కడి పవర్ ప్లాంటులో ఉద్యోగి గా పనిచేసిన కాలం నుంచి తన సోదరుడు ఠాకూర్ అయోధ్య సింగ్, తాను నిరంతరం విద్యుత్తు ప్లాం టు విస్తరణకై అప్పటి ప్రభుత్వాలను తరువాయి 2లో

## ఆధ్యాత్మికత ఉట్టిపడేలా వేములవాడ

# అభివృద్ధి

పట్టణం, ఆలయం సమాంతరంగా అభివృద్ధి

సబ్బండ వర్గాల మద్దతుతో ముందుకెళ్తున్న ఆది శ్రీనివాస్

ప్రభుత్వ విప్ ఆది నేతృత్వంలో పనిచేయడం గర్వంగా ఉంది

కాంగ్రెస్ నాయకుడు సయ్యాద్ సాబీర్





**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంతో పాటు, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు ఉంటాయని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సబ్బండ వర్గాల మద్దతుతో అభివృద్ధిలో దూసుకు పోతున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తిప్పాపూరం ఇందిరమ్మ కమిటీ సభ్యులు సయ్యాద్ సాబీర్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో వేములవాడ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం నెలకొందని, ప్రతి గ్రామానికి కనెక్టివిటీ రోడ్ల నిర్మాణం, మూలవాగులపై బ్రిడ్జిల నిర్మాణం, సాగునీరు, త్రాగునీరు తదితర అభివృద్ధి కార్యక్రమాల్లో ఆది శ్రీనివాస్ ముందున్నారన్నారు. వేములవాడ పట్టణంలోని మూల వాగు పై గత ప్రభుత్వా నిర్మించిన బ్రిడ్జి రెండుసార్లు కూలిపోయిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టిందని త్వరలోనే బ్రిడ్జి నిర్మాణం ఆది శ్రీనివాస్ సారధ్యంలో పూర్తవుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ఇందిరమ్మ పాలనలో అర్హులైన ప్రతి వారికి రేషన్ కార్డులు మంజూరు చేశారన్నారు. బతుకమ్మ చీరలను ఆనాడు కాల్చివేశారని, నేడు ఇందిరమ్మ చీరలను మహిళలు ఆనందంగా స్వీకరిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి చెప్పుకునే అంత గుండె ధైర్యాన్ని ఆది శ్రీనివాస్ ప్రజలకు కల్పించి, ప్రజల మనిషిగా మెలుగుతున్నారన్నారు. వేములవాడ నియోజకవర్గం అభివృద్ధి ఆది శ్రీనివాస్ తోనే సాధ్యమని పునరుద్ఘాటించారు.

## నామినేషన్ కేంద్రాల

# పరిశీలన



## వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలో రెండు రోజులపాటు జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 350 విద్యార్థులు పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ మండలం కండ్లపెల్లి తెల్లంగాణ మోడల్ స్కూల్ విద్యార్థుల్లు అద్భుత ప్రదర్శన కనపరిచారు. వ్యవసాయము సుస్థిర అభివృద్ధి "సీనియర్ విభాగంలో వి.వంశీకృష్ణ రైతుల కోసం రూపొందించిన అగ్రి ఫిల్" అండ్ క్యారీ టూల్ రెండవ స్థానం, ఆరోగ్యము మరియు "పరిశుభ్రత జూనియర్ విభాగంలో సిహెచ్.మహాత్ రూపొందించిన పర్యావరణ సహిత ఔషధ సమయసారని రెండవ స్థానం నిలిచారు. తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపెల్లి విద్యార్థులకు సి.శివకృష్ణ తరువాయి 2లో



# పేద విద్యార్థులకు సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్థిక చేయూత




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న నిరుపేద కుటుంబాలకు చెందిన 8 మంది విద్యార్థులకు వెల్ఫేర్ అసోసియేషన్ ఎస్ డబ్ల్యూ ఏ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో ఆర్థిక చేయూతను అందిస్తున్నామని జిల్లా అధ్యక్షులు మోతే దేవి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. చదువులో రాణించే విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం అన్నారు. పేద విద్యార్థులు పుట్ట రీచా, సిలివరి వికాస వర్ధన్, గుగ్గిల్ల అలేఖ్య, ఎర్రవెల్లి అక్షయ, ఈ .పూజశ్రీ, చీకట్ల అక్షయ, కన్నం చందు, జిల్ల వర్షిత విద్యార్థులకు ఒక్కొక్కరికి 5వేల రూపాయల చొప్పున అందించడం జరిగిందన్నారు. సామాజిక దృక్పథం కలిగిన మిత్రులతో ఏర్పాటుచేసిన ఈ సంస్థ ఎస్ డబ్ల్యూ ఏ అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవడంలో ఈ సంస్థ తోడ్పాటు అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన దబ్బెడ హనుమాన్లు, పదవీ విరమణ చెందిన మారం స్వదేశ్ కుమార్, బాల్రెడ్డి, రవీందర్ రెడ్డిలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పంజాల వెంకటేశ్వర్లు, వడ్లకొండ చంద్రం పాతూరు మహేందర్ రెడ్డి , మధుకర్ రావు,దుమాల రమానాద్ రెడ్డి ,గోవర్ధన్ , రాజలింగారెడ్డి ,మదుసూదన్ రెడ్డి ,రాజశేఖర్ రెడ్డి ,బాల్రెడ్డి, మైలారం తిరుపతి, బుస రాజేందర్ ,గోవర్ధన్ రెడ్డి సిద్ధంశెట్టి శ్రీనివాస్ ,సకినాల భాస్కర్ ,హనుమాన్లు ,తిరుపతి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, రవీందర్ రెడ్డి కదిరె శ్రీనివాస్, విక్కుర్తి అంజయ్య, హన్మంత రెడ్డి, కిషన్ రావు, శనగరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించాలి

### బిజెపి పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్ డిమాండ్..

**ప్రజా పక్షం / మెట్‌పల్లి :** పురపాలక సంఘం లోని పలు విభాగంలో అక్రమాలు జరుగుతున్నాయి అని బిజెపి పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్ అన్నారు. పట్టణంలోని భారతీయ జనాతా పార్టీ కార్యలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. పట్టణలోని అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్న పట్టణ ప్రణాళిక విభాంగ అధికారులు చూసి చూడనట్టు వివరిస్తున్నారు. రెవెన్యూ విభాగంలో నూతన ఇంటి నెంబర్‌లు పేరు మార్పిడి, సానిటేషన్ విభాంగంలో డిజిల్, బ్రీచింగ్ పౌడర్, ఫినాలే. పైన అక్రమలు జరుగుతున సంబంధిత జిల్లా ఉన్నత అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. పాలు విభాగంలో సంవత్సరాల నుండి పాతుకపోవడవంతో అవినీతి జరుగుతుంది. దీనిపైన విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన అధికారులపై సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్మి సుంకేటి విజయ్, ఉపాధ్యక్షుడు బోడ్ల నగేష్, కోశాధికారితల్లోజిభాస్కర్‌తదితరులుపాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల పై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో ఆదివారం ఏ ఏం ఆర్ గార్డెన్ లో సమావేశం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రా కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ హాజరు అయ్యారు .ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హన్మంత్ గౌడ్, మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,చిట్టినేని శ్రీనివాస్ రావు, మెంగని మహేందర్,కస్తూరి కార్తీ క్ రెడ్డి, కోల కృష్ణ, మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి, చికోటి మహేష్, వరి వెంకటేష్, మీస శంకర్, దీటి సత్యం, పద్మ, గూడ బాల్ రెడ్డి, మహేష్, హరీష్, నరేష్, మీస శ్రీను, వంశీ, వేణు, తదితరులుబీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

### మాజీ ఎమ్మెల్యే దాసరి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తెలంగాణ ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే ప్రజలను ఓటు అడగాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ, డిసెంబర్‌లో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని,పెద్దపల్లి లోని క్యాంప్ ఆఫీస్‌లో ఓదెల మండల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులకు పలు సూచనలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తూ సాగుతుందని విమర్శించారు. అలాంటి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలంటే స్థానిక సంస్థలలో బిఆర్ఎస్ అభ్యర్థులను విజయం సాధింపజేయాలని పిలుపునిచ్చారు.ప్రతి ఇంటికి తిరిగి ప్రజలతో నేరుగా మాట్లాడి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలు – 420 హామీలు శూన్యమైపోయినట్లు ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.కెసిఆర్ పాలనలో రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని, రైతుబంధు, రుణమాఫీ, ఉచిత నీటి సౌకర్యంతో వ్యవసాయం అభివృద్ధి పథంలో నడిచిందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు గంటల తరబడి లైన్లలో నిలబడే పరిస్థితి వచ్చిందని, మహిళలకు వాగ్దానం చేసిన నాలుగువేల పెన్షన్ కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లి, బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలనే సంకల్పం తో అందరూ ముందుకు సాగాలని దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్, మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్, మాజీ వార్డ్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది

(మొదటి పేజీ తరువాయి)

పిజిటి జువాలజీ గైడ్ టీచర్ గా వ్యవహరించారు. ఇదే" ప్రదర్శనలో కండ్లపల్లి మోడల్ స్కూల్ నుంచి గ్రీన్ ఎనర్జీ" జూనియర్ విభాగంలో యాసర్ అబ్బాసి, సీనియర్ విభాగంలో ఎం.దినేష్ పాల్గొని అద్భుత ప్రదర్శన కనబరిచారు. జగిత్యాల డీఈవో జగిత్యాల వివిధ మండలాలకు చెందిన ఎంఈఓలు, జిల్లా సైన్స్ ఆఫీసర్ గారి చేతుల మీదుగా తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపెల్లి విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్లాస్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలో మంచి ప్రతిభను కనబరిచిన మోడల్ స్కూల్ విద్యార్థులను గైడ్ టీచర్ ను పాఠశాల ప్రిన్సిపల్ సరితా దేవి, ఇంచార్జి ప్రిన్సిపాల్ సతీష్, వైస్ ప్రిన్సిపల్ నాగేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## విద్యుత్తు కార్మిక బిడ్డగా కలను నేరవేర్చా!

(మొదటి పేజీ తరువాయి)

కోరినట్లు తెలిపారు. ఎన్నోవిధాల ఒత్తిడి తెచ్చి ఏలాగైన నూతన పవర్ ప్లాంటు నెలకొల్పాలని కృషి చేసినట్లు తెలిపారు. ఇన్నేళ్ల తర్వాత మంత్రి డి.శ్రీధర్‌బాబు సహకారంతో మా కల నేరవేరిందన్నారు. అదేవిధంగా మాజీ మంత్రి టి.జీవన్‌రెడ్డి, ప్రస్తుత మంత్రి డి.శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారుడు హార్కర వేణుగోపాల్‌రావు, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి విద్యుత్తు ప్లాంటు విస్తరణకై పోరాటం చేశామన్నారు. పెద్ద ఎత్తున బస్సు పాదయాత్ర చేపట్టామన్నారు. విద్యుత్తు ప్లాంటు ఆపే ప్రయత్నాలు ఏవరూ చేసిన ఊరుకూనేది లేదన్నారు. ఖబర్ధార్ అంటూ ఇక్కడి ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారన్నారు. గోదావరిఖని, ఎన్‌టిపిసి, రామగుండం ప్రాంతాల్లో కబ్జా చేసి అక్రమంగా కట్టుకున్న షెడ్లను తొలగించి పెద్ద ఎత్తున రోడ్డు విస్తరణ చేపడ్తున్నామని, పేద చిరు వ్యాపారులకు స్థలం ఇచ్చి తిరిగి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. కూల్చివేతలతో తాను కూడ బాధపడ్తున్నానని కానీ, అభివృద్ధి కావాలంటే తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఠాకూర్ అయోధ్యసింగ్, మనాలి ఠాకూర్, దీటి బాలరాజు, బొంతల రాజేష్, మహంకాళి స్వామి, ఈదునూరి హరిప్రసాద్, ఇస్సంపల్లి అంజుల్, బందారపు బుగ్గరాములుగౌడ్, ఎండి.గౌస్‌బాబా, అప్పాసి శ్రీనివాస్, సిరిశెట్టి సతీష్‌గౌడ్, మిర్జా సలీంబేగ్, అష్రఫ్‌ఖాన్, సింగం సత్తయ్యగౌడ్, జెన్‌కో కార్మిక సంఘాల నాయకులు అబ్దుల్ నజ్మీ, అబ్దుల్ తఖీ, బొడ్డు యాదగిరి, టి.కృష్ణమూర్తి, ఎండి.సలీం, జాహంగీర్ అహ్మద్, మహ్మద్, నస్రీన్ బేగం, అనితాచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాల పరిశీలన



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన అడ్వర్టైజ్మెంట్, కరపత్రాలు, ఫ్లెక్సీలు ఇతర ముద్రణలపై రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ ఈ సీ) నిబంధనలు పాటించాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ)గడ్డం నగేష్ సూచించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పలు మీడియా సంస్థల అడ్వర్టైజ్మెంట్ ప్రతినిధులు, ప్రింటింగ్, ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులు, బాధ్యులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆదివారం అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్ మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లో భాగంగా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ప్రచారానికి సంబంధించి అడ్వర్టైజ్మెంట్, కరపత్రాలు, ఫ్లెక్సీలు ప్రింట్ చేసేందుకు వారి బ్యాంక్ ఖాతా నుంచే డబ్బులు చెల్లించాలని తెలిపారు. అడ్వర్టైజ్మెంట్, కరపత్రాలు, ఫ్లెక్సీలు ప్రింట్ లపై ప్రత్యేక కమిటీ పర్యవేక్షించి, పోటీలో ఉన్న అభ్యర్థుల వ్యయంలో జమచేస్తారని స్పష్టం చేశారు.

### నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్..

రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్ ఆదివారం పరిశీలించారు. బోయినపల్లి మండలంలోని కొదురుపాక, బోయినపల్లి, కోరెం, స్తం భంపల్లిలోని ఆర్ఓ కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిద్ధం గా ఉంచిన నామినేషన్ పత్రాలు, హెల్ప్ డెస్క్ పరిశీలించి, సూచనలు చేశారు.

## గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** తనను ముత్యంపేట గ్రామ సర్పంచ్‌గా గెలిపిస్తే ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తూ పాలేరుగా పనిచేస్తానని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గౌరు నగేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ మాట్లాడారు .గ్రామాభివృద్ధి ద్యేయంగా గత పది సంవత్సరాలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు పనులు చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించానని, గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని కూల్చిన చోటే తిరిగి నిర్మాణం చేపట్టేలా చొరవ చూపుతానని ఈ విషయమై ప్రజలకు బాండ్ పేపర్ సైతం రాసిస్తానని ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు హామీఇచ్చారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు వస్తున్నానని ప్రజలంతా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలంటూ ప్రచారం చేపట్టారు. ఈయన వెంట పలుకుల సంఘాల నాయకులు, తదితరులున్నారు.

## అయ్యప్ప ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

### చైర్మన్ పొన్నం రాజేష్ గౌడ్



**ప్రజాపక్షం/ చొప్పదండి:** పట్టణంలోని శ్రీవెంకటేశ్వర మణికంఠ ఆలయ నూతన చైర్మన్‌గా పొన్నం రాజేష్ గౌడ్ ఎన్నికయ్యారు. ఆదివారం ఆలయ ఆవరణలో నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతన చైర్మన్ రాజేష్ గౌడ్ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ బాధ్యతలను గౌరవ అధ్యక్షులు వేంసాని రవీందర్ యాదవ్, గొల్లపల్లి శ్రవణ్ కుమార్, మాజీ చైర్మన్లు నలుమాచు రామకృష్ణ, బొడిగే వెంకటేష్, బొడిగే వెంకన్న, కటకం మల్లికార్జున్, చే పూరి సత్యనారాయణ, పైడ మహేష్, చీకట్ల లచ్చయ్య వహించారు. కుందూరు శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో మాలాధారణ భక్తులకు భిక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కట్ట సత్యనారాయణ, మామిడాల నిరంజన్, పోరండ్ల భాస్కర్, ఏన్నం మునీందర్, దండే రవీందర్, దండే సత్యానందం, మరిమడ్ల రాజిరెడ్డి, పిల్లి ధర్మరాజు, నార్ల నాగరాజు, తాటిపల్లి సతీష్, చల్ల శివారెడ్డి, ఐట్ల మల్లేశం, బైరగోని రవీందర్, స్వాములు పాల్గొన్నారు.

# అజార్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ పోస్టర్ ఆవిష్కరణ

### డ్రగ్స్,గంజాయి నిర్మూలనే లక్ష్యంగా క్రికెట్ టోర్నమెంట్



**ప్రజాపక్షం/కోరుట్ల :** కోరుట్ల పట్టణంలో యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే కాకుండా, సమాజంలో వేగంగా పెరుగుతున్న డ్రగ్స్, గంజాయి వ్యసనం నివారణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన అజార్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ పోస్టర్ ఆవిష్కరణ ఆదివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కోరుట్ల సిఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచేందుకు క్రీడలే ఉత్తమ మార్గం అన్నారు. ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని,ఇటువంటి క్రికెట్‌టోర్నమెంట్లు యువతను ఆరోగ్యకర దిశగా నడిపిస్తాయని,సమాజం లో డ్రగ్ దందాను నిర్మూలించేందుకు పోలీసు శాఖ కఠినంగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు.యువత చెడు మార్గాలకు దూరంగా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు చాలా అవసరమని,క్రీడలు శారీరక–మానసిక వికాసానికి పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

**డ్రగ్స్ ఫ్రీ కోరుట్ల లక్ష్యంగా టోర్నమెంట్ ప్రత్యేక ఆకర్షణ :** ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను పూర్తిగా డ్రగ్స్ అవగాహనపై కేంద్రంగా రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి మ్యాచ్ ప్రారంభానికి ముందు యువతకు డ్రగ్స్ ప్రమాదాలు,గంజాయి వ్యసనం, దుష్ప్రభావాలు,కుటుంబాలపై పడేభారం,పోలీసుల సహాయక సేవలు ఇలాంటి అంశాలపై సందేశాలు అందించనున్నారు.

**క్రీడల ద్వారా సామాజిక మార్పు నిర్వాహకుల లక్ష్యం :** ఈ సందర్భంగా అజర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల ప్రభావం మన పట్టణానికి పడకూడదని, క్రీడలు,ఆరోగ్యం, స్నేహం మూడింటినీ ఒకే వేదికపైకి తీసుకురావడం మా ఉద్దేశమని అజార్ ట్రోఫీ దీనికి ఒక ప్రారంభం మాత్రమే అని పేర్కొన్నారు.

**క్రికెట్ జట్టులు భారీగా పాల్గొనే అవకాశం :** డిసెంబర్ నెలలోనే జరగనున్న అజార్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ కోసం టీమ్ రిజిస్ట్రేషన్లు వేగంగా జరుగుతున్నాయి. వేరే రాష్ట్రాల నుండి జిల్లాల నుండి, పరిసర గ్రామాల యువతఈ టోర్నమెంట్‌ను ఉత్సాహంగా స్వాగతిస్తున్నారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అక్బరుద్దీన్, ప్రజా జ్యోతి రిపోర్టర్ సుజాయిత్ అలీ, రిజ్వాన్, అర్షత్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/ధర్మపురి :** బ్రెయిన్ స్ట్రోక్ కారణంతో పక్షవాతం సోకి మంచానికే పరిమితమైన ఓ బాధితుడికి వైద్య ఖర్చుల కోసం ఫేస్ బుక్ మిత్రులు రూ.1.13 లక్షలు సాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన బొమ్మిడి తిరుపతి ధర్మపురి పట్టణంలో బైక్ మెకానిక్ గా పనిచేస్తూ భార్యాపిల్లల్ని పోషిస్తున్నాడు.కాగా ఏడు నెలల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ కు గురై మంచానికే పరిమితమయ్యాడు. పేదరికంతో వైద్య సేవలు నిలిచిపోగా, భార్య రాజ్యలక్ష్మి ఒక హోటల్లో పని చేస్తూ అతి కష్టం మీద కుటుంబాన్ని పోషిస్తోంది. బాధిత కుటుంబ సమస్యల్ని జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ తెలుసుకొని తిరుపతి వైద్య ఖర్చులకు సాయం అందించాలని నవంబర్ 4 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేశాడు. దాతలు స్పందించి రాజ్యలక్ష్మి బ్యాంకు ఖాతాకు రూ.1.13 లక్షలు విరాళాలు అందించారు. వాటిలో కొంత మొత్తాన్ని ప్రస్తుత వైద్య ఖర్చులకోసం ఎస్బిఐ మేనేజర్ చేతుల మీదుగా ఆమెకు పంపిణీ చేయించాడు. మిగతా విరాళాలు తదుపరి వైద్య ఖర్చులకు వాడుకుంటారని రమేష్ తెలిపారు.

## బిసిల గొంతు నొక్కేందుకే అగ్రవర్ణాల కుట్ర

### దోషులను శిక్షించకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు




**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** నల్గొండ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ చోటుచేసుకున్న అమానవీయ సంఘటన యావత్ జిల్లాలో కలకలం సృష్టించింది. సర్పంచ్ పదవికి నామినేషన్ వేసేందుకు సిద్ధమైన బిసి వర్గానికి చెందిన అభ్యర్థి భర్తను కిడ్నాప్ చేసి, అత్యంత దారుణంగా చిత్రహింసలకు గురిచేయడంపై బిసి సంఘం నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దారుణాన్ని ఖండిస్తూ ఆదివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్, నాయకులు గుండవేన స్వామి, ప్రగతి మత్స్య కార్మిక సేవాసమతి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్తెం శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం, ఎల్లమ్మగూడెంకు చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన యాదగిరి భార్య నాగలక్ష్మి సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేయబోతుండగా, ఆమె భర్త యాదగిరిని కొందరు వ్యక్తులు అపహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. కిడ్నాప్ చేసిన దుండగులు యాదగిరిని పలు చోట్లకు తరలించి, నామినేషన్ పత్రాన్ని ఉపసంహరించుకోవాలని బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో యాదగిరికి మూత్రం తాగించే విధంగా అత్యంత అమానుషంగా, నమ్మశక్యం కాని రీతిలో చిత్రహింసలకు గురిచేశారని, ఈ ఘటన బిసి వర్గంపై జరుగుతున్న ఉద్దేశపూర్వక దాడిగా వారు తీవ్రంగా ఖండించారు. ఈ దాడి వెనుక రాజకీయ శక్తులు ఉన్నాయని స్పష్టం చేశారు. అధికార పార్టీకి చెందిన మంత్రి కోమటి రెడ్డి అనుచరగణమే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారని వారు బహిరంగంగా ఆరోపించారు. బిసిలను రాజ్యాధికారం నుంచి దూరం చేయాలనే ఏకైక దురుద్దేశంతోనే,వారి గొంతు నొక్కేందుకు అగ్రవర్ణాలు ఉద్దేశపూర్వకంగా ఈ కిడ్నాప్, చిత్రహింసలకు పాల్పడ్డాయని వారి పేర్కొన్నారు. తమకు వ్యతిరేకంగా నామినేషన్ వేయకుండా బెదిరించడానికే ఈ దారుణానికి ఒడిగట్టారని ఆరోపించారు. బీసీ వర్గంపై జరుగుతున్న ఈ తరహా దాడులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి,చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో బిసి సమాజం భయపడకూడదు. రాజ్యాధికారం కోసం మనం కలిసి పోరాడాలని, యావత్ బిసి సమాజం ఏకమై ఈ అన్యాయంపై గళం విప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బిసి నేతలు హెచ్చరించారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు.

## అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు సమానత్వం న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు ఆశయాలను ఆదర్శాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందడంతో పాటు అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చాడ వెంకటరమణ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమానికి చాడ వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని మండల కేంద్రంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు.అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమానికి విచ్చేసిన సభ్యులతో కచ్చు కొమురయ్య భారత రాజ్యాంగ పీఠికను సభ్యులందరి చేత చదివి వినిపించారు.ఈ సందర్భంగా చాడ వెంకటరమణ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకే దిక్సూచిగా నిలిచిన భారతరత్న అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు పాటిస్తున్నాయి. ఈ దేశ పౌరులమైన మనం అంబేద్కర్ ను ప్రతి ఆదివారం స్మరించుకోవడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో నేను పాల్పంచుకున్నందుకు నాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు . ఈ కార్యక్రమలో కచ్చు కొమురయ్య, చౌటపల్లి తిరుపతి,న్యాయ వాది చిర్ర దిలీప్,ఎర్ర సంపత్, వెలిచాల బుచ్చన్న, క్యాస సతీష్, రజక సంఘం అధ్యక్షుల కలకోట సత్యం, బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఉపాధ్యక్షులు తుడుం నర్సయ్య, భోజనపు శ్రీనివాస్,సామల వీర స్వామి, చిట్యాల దుబ్బయ్య,అంబేద్కర్ వాదులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కోరుట్ల :** రాష్ట్ర మంత్రి చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకుడు, సీనియర్ జర్నలిస్ట్ బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకులు కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల నరసయ్య, మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బద్ది మురళీధర్, ఉయ్యాల శోభన్, పొట్ట లక్ష్మణ్, గురు మంతుల సత్తయ్య, సామల వేణుగోపాల్, కండ్లే మైకల్ ,కంబ ఆనంద్, పసుల చిన్నయ్య, ఓటారి కారి నాగభూషణం,తదితరులు పాల్గొన్నారు.

## చూసీ చూడనట్టుగానే వదిలేస్తున్నారు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే పట్టుకొని శిక్షిస్తామన్న అధికారుల ప్రకటనలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. నిత్యం మండలం నుండి ఇసుక అక్రమా రవాణా పెద్ద ఎత్తున జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోకుండా చూచి చూడంటుగానే వదిలేస్తున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పశు వైద్యశాల పక్కనే రహదారిపై అదుపుతప్పి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ట్రాలీ బోల్తా కొట్టడంతో పెను ప్రమాదమే తప్పింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణానికి జరగకపోగా,నిత్యం ప్రజలు సంచరించే ప్రాంతంలో ఇసుక ట్రాక్టర్ బోల్తా కొట్టడం స్థానికులను కలవరపెట్టింది. ఏదైనా ప్రాణాప్రాయం జరిగితే బాధ్యులు ఎవరని అధికారులే దందాకు ప్రోత్సహిస్తున్నారా అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమైనాప్పటికీ మండలంలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డాగా మారింది అనడంలో అతిశయోక్తి లేదు.

## ఎల్లవేళలా అందుబాటులో ఉండి పనిచేస్తా

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** అధికారం కోసం కా దు, నిరుపేదల సంక్షేమానికి గ్రామ అభివృద్ధికి సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నానని ప్రజలంతా ఆశీర్వదించి గెలిపించాలని రాఘవపేట బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి తోట శ్రీనివాస్ ఓటర్లను ఆ కాంక్షించారు. ఈ మేరకు ఆదివారం గ్రామంలో ఇంటింటా తిరుగు తూ సర్పంచిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని, ప్రజాక్షేత్రం లో నిలబడి ప్రజా సమస్యల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉండి పనిచేస్తానని ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించాలని,మాజీ ఎమ్మె ల్యే విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ల కృ షితో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని ప్రధాన ఎజెండాను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేపట్టి హామీ ఇచ్చారు.

## సమస్యలను తీర్చడమే ప్రధాన లక్ష్యం



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ గా ఉన్న గ్రామంలో నెలకొన్న సమస్యలను తీర్చడమే ప్రధాన లక్ష్యమని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి చిట్యాల లక్ష్మణ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో గత ఏడేళ్ల కాలంలో సర్పంచ్ లేక గ్రామ ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తనను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని కోరుతూ ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారంలో ముం దుకు సాగారు. వివిధ సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని భారీ మెజార్టీతో గెలిపించాలని 5వ వార్డులో ప్రచారం నిర్వహించారు.

# విద్యారంగ సమస్యలపై పోరాడుతాం టి.ఆర్.టి.ఎస్.

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : తెలంగాణ రాష్ట్రంలోని విద్యారంగాన్ని బలోపేతం చేయడమే తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అంతిమ లక్ష్యమని టి.ఆర్.టి.ఎస్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు కటకం రమేష్,మారెడ్డి అంజిరెడ్డిలు పేర్కొన్నారు.ఆదివారం రోజు వేములవాడ కేంద్రంలోని గౌడ సంఘ భవనంలో,రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర బాధ్యులతో పాటు,జిల్లా సంఘం బాధ్యులు వివిధ అంశాలపై చర్చించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా డీ.ఎస్.సి 2003 తర్వాత నియామకమైన నూతన ఉపాధ్యాయులకు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నూతన పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి,దాని స్థానంలో పాత పెన్షన్ విధానం అమలు చేయాలని రాష్ట్ర కౌన్సిల్ లో తీర్మానం చేయడం జరిగిందన్నారు.ఎన్.సి.టి ఈ నిబంధనల ప్రకారం ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం టెట్ పరీక్షలు తప్పనిసరిగా రాయాలనే నిబంధన సమంజసం కాదని,కావున ఈ నిబంధనలను సవరించి,ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలని వారు డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న మూడు డీఏలను వెంటనే విడుదల చేయాలని,ప్రభుత్వం పిఆర్సిని వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకుని,ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవలను అందే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ప్రతి మండలంలో ఒక బెస్ట్ అవైలేబుల్ స్కూల్ ను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వానికి సూచించారు.ప్రాథమిక విద్యను బలోపేతం చేసే విధంగా,ప్రతి పాఠశాలలో తరగతి గదికి ఒక ఉపాధ్యాయుని నియమించి ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన విధులల్లో కాకుండా బోధ నేతర విధులకు ప్రాధాన్యమిచ్చేటట్లు నిబంధనలను రూపొందించడం సమంజసం కాదని,కావున ప్రభుత్వం బోధనపై ఎక్కువగా దృష్టి పెట్టే విధంగా,ఉపాధ్యాయులను బోధనేతర విధులకు దూరంగా ఉంచాలని ప్రభుత్వానికి సూచించారు.పాఠశాలల్లో మధ్యాహ్న భోజన బాధ్యతలను వివిధ ఏజెన్సీలకు అప్పగించాలని వారు కోరారు. నిర్మల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దర్శనం దేవేందర్,గడ్డం భూమన్న,బింగంపల్లి ప్రశాంత్,తాళ్ల చిన్నయ్య మొదలగువారు పాల్గొన్నారు.




# 3వ ప్రపంచ తెలుగు మహాసభల ఆహ్వాన పత్రాలు ఆవిష్కరణ

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ లో తెలంగాణ ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రాంగణంలో ఇటీవల 3వ ప్రపంచ తెలుగు మహాసభల ఆత్మీయ ఆహ్వాన పత్రాలు,కరపత్రాలను ప్రముఖ పద్యకవి బి.వెంకట్ ఆవిష్కరించారు.మల్లినాథసూరి కళాపీఠం ఏడుపాయల సంస్థాన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నిర్మల భారతి సాహిత్య సాంస్కృతిక కళా సామాజిక సేవా క్షేత్రం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ఈ 3వ ప్రపంచ తెలుగు మహాసభలు 2026 జనవరి 3,4,5 తేదీలలో ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు అమరావతిలో జరగనున్నాయి .ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు డా. గజల్ శ్రీనివాస్ ఈ సభలను పర్యవేక్షించనున్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.ఈ మహాసభల్లో తెలుగు వైభవాన్ని,సంస్కృతిని చాటిచెప్పే విధంగా తెలుగు సాహిత్య సభలు,కవి సమ్మేళనాలు,అష్టావధానాలు,శతావధానాలు, సాహిత్య సమీక్షలు,హరికథలు,బుర్రకథలు, పద్య,సాంఘిక నాటకాలు,జానపద,శాస్త్రీయ నృత్యాలు, హాస్యవల్లరి, గ్రంథావిష్కరణలు,సాహితీ సదస్సులు వంటి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి.ప్రపంచ స్థాయిలోని మహా సాహితీ మేధావులు,ప్రముఖులు ఇందులో పాల్గొననున్నారు.ఈ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని పద్యకవి డా.బి.వెంకట్ తెలుగు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమ ఆవిష్కరణలో పద్యకవి డా.బి.వెంకట్ తో పాటు కవులునేరెళ్ల హన్మంతు,పత్తి శివప్రసాద్,అంబటి నారాయణ,పోలీస్ భీమేష్,కొండూరి పోతన్న,కొడారి దశరథ్,శశికుమార్,గంగన్న,బన్సీరాజు,చెనిగారపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# కవి డా.బి.వెంకట్‌కు రాష్ట్ర స్థాయి కల స్నేహం ఆత్మీయ సన్మానం

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్‌కు చెందిన ప్రముఖ పద్యకవి,వ్యాఖ్యాత,కవియాత్ర జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రచయితల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డా.బి.వెంకట్ రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమ్మేళనంలో ఘన సన్మానం అందుకున్నారు.ఆయనకు ఈ సన్మానాన్ని 'కలం స్నేహం వ్యవస్థాపకులు ఆచార్య గోపాల్,డా.కావేరి ఫౌండేషన్ చైర్మన్ డా.అప్పాల చక్రధారి,జాతీయ కన్వీనర్ గీతాశ్రీ స్వర్గం,జిల్లా అధ్యక్షులు దేవిప్రియ,సమన్వయ కార్యదర్శులు కదారి దశరథ్,కొండూరి పోతన్న,తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల హన్మంతుల చేతుల మీదుగా అందించారు.రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ సమ్మేళన సభలో డా.బి.వెంకట్ మాట్లాడుతూ,సంగీతాది లలిత కళలకు విద్యయే మూలమని పేర్కొన్నారు.సరస్వతీ అమ్మవారి అనుగ్రహముతో ప్రతి ఒక్కరూ అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.అనంతరం ఆయన సంస్కృత సుభాషితాలు,శ్లోకాలు,తెలుగు పద్యాలను గానం చేసి సభికులను ఆకట్టుకున్నారు.సమాజానికి తాను అందించిన సాహితీ సేవలకు గుర్తింపుగా ఈ విశిష్ట అతిథి సన్మానాన్ని అందుకున్నట్లు డా.బి.వెంకట్ తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రముఖ కవులు బొండిడి పురుషోత్తంరావు,అంబటి నారాయణ,ప్రతి శివప్రసాద్,పోలీస్ భీమేష్ లు డా.బి.వెంకట్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# విద్యుత్ అంతరాయం

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలోని 33/11 కేవీ ఆదర్శనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతు పనుల కారణంగా సోమవారం రోజు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది.సబ్‌స్టేషన్ పెయింటింగ్ పనుల దృష్ట్యా ఈ చర్య తీసుకుంటున్నట్లు అధికారులు ప్రకటించా రు.ఉదయం 10 గంటల నుండి మధ్యా హ్నం 2 గంటల వరకు మొత్తం నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.ఆదర్శనగర్,జీఎన్ఆర్ కాలనీ, ఈద్గాం, గాయత్రి పురం,సిద్దాపూర్,రాంనగర్, భాగ్యనగర్, సోఫీనగర్,డీమార్ట్,సాగర్ కన్వెన్షన్‌హాల్,మహమ్మదీ య మజీద్,సిద్దాపూర్ వాటర్ వర్క్స్ ప్రాంతాలలోని వినియోగదారులకు ఈ అంతరాయం వర్తిస్తుంది.వినియోగదారులందరూ సహకరించి,ఈ అసౌకర్యాన్ని గమనించగలరు అని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

# వరినాట్లు వేయడానికి సిద్ధమైన్న రైతన్నలు

ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వడ్యాట్, దోన్పల్, సుంకెట్, ధర్మోర పాటు ఆయా గ్రామాలలో రైతులు పంట పొలాలను దుక్కి దున్ని దమ్ము చేసిన పొలాల్లో నారు పోసి వేసంగి వరినాట్లు వేయడానికి పంట పొలాలను సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్ నెలలో వేసంగి వరినాట్లు వేయడానికి ఆయా గ్రామాలలోని రైతులు పంట పొలాలను సిద్ధం చేసుకొని వరినాట్లు వేయడానికి సిద్ధమయ్యారు.

# ఎడపల్లిలో గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి

ప్రశాంతంగా ముగిసిన స్క్రూటినీ ప్రక్రియ

ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో మొదటి ఘట్టం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ముఖ్యంగా నామినేషన్ల స్వీకరణలో భాగంగా చివరి రోజు భారీ సంఖ్యలో అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. దీంతో మండలంలో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. మండలంలోని మొత్తం 17 గ్రామాలలో సర్పంచ్, 166వార్డు సభ్యుల పదవులకు పోటీ చేసేందుకు అభ్యర్థులు తమ ఉత్సాహాన్ని చూపారు. తొలి రెండు రోజుల కంటే చివరి రోజు నామినేషన్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ ప్రక్రియ అం తా పోలీసుల బందోబస్తులో ఎటువం టి అవాంతరాలు లేకుండా ప్రశాంతం గా ముగియడం విశేషం.ఎన్నికల ని యమావళిని అనుసరించి, దాఖలైన నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియను అధికారులు ఆదివారం చేపట్టారు. వార్డు సభ్యుల స్థానాలకు మొత్తం 354నామినేషన్లు మిగిలాయి .నామినేషన్ల ప్రక్రియ పూర్తయి, స్క్రూటినీ ముగియడం తో అభ్యర్థులు తమ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తూ ఆదివారం నుంచే ఎన్నికల ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించారు. దీంతో ఎడపల్లి మండల ంలో గ్రామ పంచాయతీ ఎన్నికల స ందడి తారాస్థాయికి చేరుకుం ది. 17గ్రామాల్లో 16గ్రామాల సర్పంచులకు పోటీ నెలకొనగా బాపునగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి ఒక్కరే నామినేషన్ వేయగా ఎట్టకేలకు ఆ పదవి ఏకగ్రీవంగా ఎన్నికైంది. అ లాగే మండలంలో 166వార్డులకు గాను పలు గ్రామాల్లో 38వార్డులు ఏకగ్రీవం కాగా, అంబం గ్రామాల్లో మూడవ వార్డుకు ఒక్కరూ కూడ నామినేషన్ వేయకపోవడంతో ఆ వార్డు అలాగే మిగిలిపోయింది.



# కారు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాపక్షం / హాజీపూర్ : హాజీపూర్ మండలంలో రోడ్డు ప్రమాదం జరిగి ఒక వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ స్వరూప్ రాజ్ తెలిపారు. తెనుగు గూడెం లంబాడీ తండాకు చెందిన నూనె రాజశేఖర్ ప్రస్తుతం హాజీపూర్‌లో నివాసం ఉంటున్నాడని పేర్కొన్నారు. శనివారం రాత్రి స్థానిక రేషన్ షాపు వద్ద ఎన్‌హెచ్ 63 రహదారిని దాటుతుండగా లక్సెట్టిపేట వైపు నుండి మంచిర్యాల వైపు వెళ్తున్న టిఎస్ 21 జె 6074 నంబరు గల కారు ఢీకొట్టిందని వివరించారు. తీవ్ర గాయాలైన రాజశేఖర్‌ను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి వివాహం కాలేదని, మేనవదిన చింతకింది లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

# తిమ్మాపూర్ న్యూ వంజరి సంఘం నూతన ఎన్నిక

ప్రజాపక్షం/ఖానాపూర్ : ఖానాపూర్ పట్టణంలో తిమ్మాపూర్ న్యూ వంజరి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా సాడిగె రమణరాజు,ప్రధాన కార్యదర్శిగా దాత్రిక రాము,కోశాధికారిగా కాలేరి నాగభూషణం, ఉపాధ్యక్షుడిగా అమంద రాజు,కరిపె రాజారాం,సాడిగె ప్రసాద్, నవాత్ వేణుగోపాల్,సహ కోశాధికారిగా దేవోజి శంకర్,గౌరవ అధ్యక్షుడిగా సాడిగె గంగరాజం,మట్టేరి గంగాధర్,డీ.లక్ష్మణ్,సహాయ కార్యదర్శులుగా కరిపె రాజేందర్,సాడిగె నర్సింహరాజు,కరిపె రాజ్కుమల్,కాలేరి రాజేశ్వర్,ముఖ్య సలహాదారులుగా సాడిగె భుచ్చన్న,ముప్పెరి రాకేష్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడారు.సమష్టి ఐక్యమత్యంతో సంఘ బలోపేతం చేయడంతో అభివృద్ధి,సంక్షేమానికి కృషిచేస్తామని అన్నారు.

# మార్గదర్శకాలకనుగుణంగా నామినేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి

ప్రజాపక్షం/సోన్ : ఎన్నికల మార్గదర్శకాలను అనుగుణంగా నామినేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఎన్నికల స్టేట్ అబ్జర్వర్ ఆయేషా అధికారులకు సూచించారు.ఆదివారం సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ క్లస్టర్ కేంద్రాన్ని వారు సందర్శించారు. అక్కడ ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు.నామినేషన్ దాఖలు కొరకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని,ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.వీరి వెంట ఎంపీడీవో సురేష్,ఎంపీ ఓ జ్యోతి,పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ ఇతర సిబ్బంది ఉన్నారు.

# బిఆర్ఎస్ నాయకులకు బిజెపిలోకి ఆహ్వానం

ప్రజాపక్షం/సోన్ : మండలంలోని లోకల్ వెల్మల్ గ్రామానికి చెందిన పలువురు భారాస(బిఆర్ఎస్) నా యకులు ఆదివారం నాడు భారతీయ జన తా పార్టీ(బిజెపి)లో చేరారు.భారాస నుండి చాతిరి గంగాధర్,వంజరి మహేందర్,బండి చిన్న మల్లయ్య,భూమ్మయ్య,రాజేశ్వర్,వెల్మల రాజు బీజేపీలో చేరారు.ఈ సందర్భంగా బీజేపీ పార్టీ అధ్యక్షుడు మార.గంగారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సరికెల గంగన్న,మాజీ ఎంపీపీ హరీష్ రెడ్డి,మాజీ సర్పంచులు రాజేశ్వర్,సాయన్న,మల్లేష్,జక్కా చిన్నయ్య,తదితరులు పాల్గొన్నారు. వెల్మల్ గ్రామ ప్రజలు,కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కోరారు.

# అశోక్ సాగర్ చెరువులో మునిగి వ్యక్తి మృతి

ప్రజాపక్షం/ఎడపల్లి: కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ సమీపంలోని అశోక్ సాగర్ చెరువు వద్ద ఆదివారం చోటుచేసుకుంది. బోధన్ మండలం ఆచన్‌పల్లికి చెందిన షేక్ యూసఫ్(55) వృత్తిరీత్యా కుక్ మాస్టర్‌గా పనిచేసేవారు. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా మనోవేదనకు గురైన యూసఫ్ ఆదివారం జాన్కంపేట్ సమీపంలోని అశోక్ సాగర్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకొని ఉంటారని స్థానికులు, కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. స్థానిక మత్స్యకారుల సహాయంతో పోలీసులు చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. కొంత సమయం తరువాత, వారు షేక్ యూసఫ్ మృతదేహాన్ని వెలికితీశారు. ఈ ఘటనపై ఎడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి పట్టణంలో కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి 68వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక సాయిబాబా మందిరంలో పూజలు నిర్వహించి అనంతరం ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, నాయకులు సొత్కు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్ మాట్లాడారు. వివేక్ వెంకటస్వామి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాకముందే విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మందమర్రి పట్టణంలోని ప్రతి వార్డులో బోర్వెల్స్, వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఎండాకాలంలో నీటి సరఫరా, విద్యార్థులకు బెంచీల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఎంపిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాటాలు చేసి ఉద్యమానికి బలాన్నిచ్చారని ప్రశంసించారు. పట్టణంలోని ప్రతి వార్డులో రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టిన అభివృద్ధి శిల్పి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పట్టణ అధ్యక్షులు జమీల్, మహిళా అధ్యక్షురాలు రజిని, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు హఫీజ్, నాయకులు ఉదయ్, తిరుమల్, రమేష్, సుకూర్, ఆంజనేయులు, శంకర్ గౌడ్, అర్జున్, తిరుపతి, నర్సోజీ, రాజు, శ్రీనివాసరావు, విజయ్, ఇసాక్, చోటే మియా, కిరణ్, లక్ష్మణ్, విజయ్, కవిత, స్వరూప లక్ష్మి,



సామ్యూల్, పవన్, జావిద్ ఖాన్, తిరుపతి, వెంకటేష్, శివరామకృష్ణ, రాజేష్, సారంగపాణి, షరీఫ్, లక్ష్మణ్, సురేందర్, తిరుపతి, అంజి, భూమయ్య తదితర కాంగ్రెస్ నాయకులు, కాకా అభిమానులు పాల్గొన్నారు.

## నామినేషన కేంద్రాల పరిశీలన



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్నికల నామినేషన్ కేంద్రాలైన మహ్మద్‌నగర్, బంజేపల్లి, మాగి గ్రామాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి, రూరల్ సీఐ తిరుపతయ్యలు ఆదివారం సందర్శించి బందోబస్తును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్ వేయడానికి అభ్యర్థితో పాటు ఇద్దరు మద్దతుదారులకు మాత్రమే నామినేషన్ కేంద్రంలోనికి అనుమతి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ర్యాలీలకు, సమావేశాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి సంబంధిత అధికారుల వద్ద తీసుకోవాలని, లేని యెడల కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.

# నాలుగు గోడల మధ్య నలుగుతున్న బతుకులు

### అధికారుల అలసత్వంతో పదేళ్లుగా విద్యార్థుల పాట్లు
### సూర్యరశ్మి లేక.. ఎరువుల వాసనతో అనారోగ్యం
### చెన్నూరు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల దుస్థితి




**ప్రజాపక్షం / చెన్నూరు :** పేరుకు స్కూలే అయినా అది జైలును తలపిస్తోంది. విద్యార్థులకు మెరుగైన విద్య, వసతి కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో పదేళ్లుగా విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు. చెన్నూరు పాత బస్టాండు ఆవరణలో కొనసాగుతున్న ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో 350 మందికి పైగా విద్యార్థులు ఇరకైన గదుల్లో మగ్గిపోతూ, కనీస సౌకర్యాలకు నోచుకోక అవస్థలు పడుతున్నారు. అద్దె భవనంలో కొనసాగుతున్న ఈ పాఠశాలలో తరగతి గదులు, వసతి గదులు సూర్యకాంతి చొరబడని విధంగా ఉండటంతో విద్యార్థులు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. సూర్యరశ్మి తగలకపోవడంతో ఎదిగే పిల్లల్లో విటమిన్‌డి లోపం ఏర్పడి రోగనిరోధక శక్తి సన్నగిల్లుతోంది. ఎముకలు, కండరాల బలహీనతతో బాధపడుతున్నారు. ఇరకైన గదుల్లో మానసిక క్షోభ అనుభవిస్తూ.. కిటికీల ఊచలు పట్టుకుని తల్లిదండ్రుల రాక కోసం ఖైదీల్లా ఎదురుచూస్తున్న దృశ్యాలు చూపరులను కలచివేస్తున్నాయి.ప్రాణాలతో చెలగాటంపాఠశాల భవనం లోనే ఎరువుల దుకాణం నిర్వహిస్తుండటం విద్యార్థుల పాలిట శాపంగా మారింది. పురుగుల మందులు, ఎరువుల ఘాటు వాసనతో విద్యార్థులు శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. రెండేళ్ల క్రితమే మండల వ్యవసాయాధికారి కవిత దుకాణాన్ని మార్చాలని ఆదేశించినా యజమాని బేఖాతరు చేశారు. గతంలో భీరెల్లి గ్రామానికి చెందిన ఓ పదో తరగతి విద్యార్థి ఈ ఇబ్బందులు తాళలేక ఆత్మహత్యాయత్నం చేశాడనే ఆరోపణలు ఉన్నా అధికారుల్లో చలనం రాకపోవడం విస్మయం కలిగిస్తోంది.

#### అద్దె కోసమేనా?

వందలాది మంది విద్యార్థులకు ఆ భవనం సరిపోదని తెలిసినా, ప్రభుత్వం నుంచి ప్రతినెలా వచ్చే లక్షల రూపాయల అద్దె కోసమే పాఠశాలను అక్కడి నుంచి మార్చడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. భవన యజమాని నుంచి ముడుపులు అందుతుండటం వల్లే అధికారులు విద్యార్థుల ప్రాణాలను పణంగా పెడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలను విశాలమైన భవనంలోకి మార్చాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. **ఆందోళన తప్పదు:** ఎండి నయాబ్ కిక్కిరిసిన అద్దె భవనంలో విద్యార్థులు నలిగిపోతున్నారు. నిర్వహిస్తున్న ఫర్టిలైజర్ షాపు విషవాయువులతో, సూర్యరశ్మి లేక విటమిన్‌డి లోపంతో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి హాస్టల్ ను అనువైన భవనంలోకి మార్చాలి. లేనిపక్షంలో బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం అని విద్యార్థి సంఘం నాయకులు నయాబ్ అన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ప్రజలతో మమేకమై పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, ఐక్యతతో ముందుకు సాగితే కాంగ్రెస్ విజయం ఖాయమని నమ్మకం వ్యక్తం చేశారు. ప్రతీ కార్యకర్త, మండల అధ్యక్షుడు ఈ ఎన్నికల్లో తమవంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.

## రెండో విడత నామినేషన్లు ప్రారంభం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** కామారెడ్డి జిల్లాలో రెండవ విడత సర్పంచు, వార్డు సభ్యుల స్థానాల నామినేషన్లు ఆదివారం ప్రారంభమయ్యాయి. జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాల్లో మొదటిరోజు మొత్తం 17 సర్పంచు స్థానాలకు నామినేషన్లు దాఖలు కాగా నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామపంచాయతీ సర్పంచు కొరకు ఒక నామినేషన్ అచ్చంపేట పంచాయతీ సర్పంచు కొరకు 3 నామినేషన్లు, నిజాంసాగర్ మండలంలో 4 నామినేషన్లు రాగా మహ్మద్‌నగర్ మండలంలోని 14నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు.

## రుషితుల్య మహా పడిపూజ

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని జక్కాపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం గ్రామానికి చెందిన 18వ నారికేళ గురుస్వామి కల్లెంపేట సాయాగౌడ్ ఆధ్వర్యంలో నారికేళ 18వ పడిపూజ రుషితుల్య మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గణపతి హోమం, పుణ్యాహవచనం, 18 మెట్లపూజ, భజన ఇతర కార్యక్రమాలు కొనసాగాయి. నిజాంసాగర్, అచ్చంపేట్, మహ్మద్‌నగర్, ఎల్లారెడ్డి, పిట్లం, బాచేపల్లి, కల్హేర్ తదితర మండలాల నుండి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో 57 గొర్రెలు మృతి

**ప్రజాపక్షం / చెన్నూరు :** మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం తుర్కపల్లి గ్రామంలో క్రిమిసంహారక మందుల అవశేషాలున్న వరి ధాన్యం తిని 57 గొర్రెలు మృతి చెందాయి. ఇటీవల పంట పొలాల్లో మందులు పిచికారీ చేయడంతో ఆ ధాన్యాన్ని తిన్న గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడగా, మరో 15 గొర్రెల పరిస్థితి విషమంగా ఉంది. విషయం తెలుసుకున్న చెన్నూరు నియోజకవర్గ యాదవ్ సంఘం అధ్యక్షులు ఈర్ల మల్లికార్జున్ యాదవ్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాధిత కుటుంబాలను ఓదార్చారు. పొలాల్లో వేసిన క్రిమిసంహారక మందుల వల్లే ఈ ఘటన జరిగిందని తెలిపారు. గొర్రెల మృతితో నష్టపోయిన కుటుంబాలకు చెన్నూరు ఎంఎల్ఎ, మైనింగ్ శాఖ మంత్రి స్పందించి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం / దండేపల్లి :** 2025–26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు డిసెంబర్ 7లోగా దరఖాస్తు చేసుకోవాలని దండేపల్లి ఉన్నత పాఠశాల సమన్వయ కర్త సంగర్స్ రాజేశ్వర్ రావు తెలిపారు. ఇదే చివరి అవకాశమని, ఆసక్తిగల అభ్యాసకులు నిజ ధృవీకరణ పత్రాలతో సంప్రదించాలని పేర్కొన్నారు. ప్రవేశ రుసుమును మీ సేవ లేదా ఆన్‌లైన్ కేంద్రాల్లో చెల్లించి, రెండు జతల ధృవీకరణ పత్రాలను అభ్యాసకుల సంతకాలతో పాఠశాలలో అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8309769067 నంబర్ లో సంప్రదించాలని కోరారు.

## వృద్ధురాలకు నిత్యావసరాల పంపిణీ

**ప్రజాపక్షం / దండేపల్లి :** దండేపల్లి మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధురాలు కాసవేణి నర్సమ్మకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. సత్యసాయి సేవాదళ్ కోఆర్డినేటర్ పసుపునూటి సాయిరాం కూతురు సాయిత్య 4వ వర్ధంతి సందర్భంగా ఈ అమృత కలశాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్యసాయి భజన సేవాదళ్ జాయింట్ కోఆర్డినేటర్ తాళ్ల కుమారస్వామి గౌడ్, సభ్యులు దుర్గం గురువయ్య, అశోక్, మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఎంఇఒ వేణుగోపాలరావుకు ఘన వీడ్కోలు

**ప్రజాపక్షం / సిర్పూర్(టి) :** సిర్పూర్ (టి) మండల విద్యాధికారి దొంతి రాజు వేణుగోపాలరావు పదవీ విరమణ సందర్భంగా ఆదివారం ఘనంగా వీడ్కోలు పలికారు. మండలంలోని వేంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. మూడున్నర దశాబ్దాల పాటు విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తూ, ఎస్‌జిటి స్థాయి నుంచి ఎస్ఎ, ప్రధానోపాధ్యాయులుగా, అనంతరం మండల నోడల్ ఆఫీసర్, ఎంఇఒగా ఎదిగి విశేష సేవలందించారని గుర్తు చేశారు. పాఠశాల ఆవరణలో ఉద్యానవన అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. సమావేశాల్లో వృత్తి



ధర్మంపై దిశానిర్దేశం చేస్తూ, అందరితో సమానత్వంతో మెలిగేవారని పేర్కొన్నారు. వేణుగోపాలరావు శేష జీవితం ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం / రామకృష్ణాపూర్ :** కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినం పురస్కరించుకుని క్యాతనపల్లిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మున్సిపాలిటీలోని 9వ వార్డు మంజునాథ్ హిల్స్ వద్ద స్థానిక కాంగ్రెస్ నాయకులు గోపతి బానేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గోపతి బానేష్ మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామి కార్మికులు, ఆర్థికంగా వెనుకబడిన వారికి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. వారి సేవా స్ఫూర్తితో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో 100 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.

## ప్రతి ఆదివారం ఉచిత మధుమేహ పరీక్షలు

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రతి ఆదివారం ఉచిత మధుమేహ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహిస్తామని ప్రోగ్రాం చైర్పర్సన్ లయన్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తపేట, కిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, మార్వాడీ యువమంచ్ సహకారంతో ఆదివారం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు శిబిరం నిరంతరాయంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని ప్రయాణికులు, పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. లయన్ అధ్యక్షులు రతన్ గేన్, కార్యదర్శి అరుణ్ లోయ, లయన్ హరీష్, అనిల్, కిమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అనాథలు వృద్ధులకు దాతల చేయూత అవసరం

**ప్రజాపక్షం/సంగెం:** మండలంలో రోజురోజుకూ పెరుగుతున్న చలి తీవ్రత అనాథలు, నిరుపేద వృద్ధులను గజగజ వణికిస్తోంది. చలికాలం మొదలవడంతో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. ఈ నేపథ్యంలో, కనీస రక్షణ లేని నిరుపేద విద్యార్థులు, అనాథ వృద్ధుల పరిస్థితి దయనీయంగా మారింది. 130 మందికి దుప్పట్లు అవసరం సంగెం మండలంలో తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థులు, కొడుకుకూతురు లేక ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులు దాదాపు 130 మంది ఉన్నట్లు అంచనా. వీరిలో చాలా మంది కటిక పేదరికంలో మగ్గుతూ కనీసం ఒక్క దుప్పటి కూడా కొనుక్కోలేని స్థితిలో ఉన్నారు. ప్రస్తుతం చలి తీవ్రత పెరిగినందున, వీరికి తక్షణమే దుప్పట్ల అవసరం ఎంతైనా ఉందని పలువురు సామాజిక కార్యకర్తలు దృష్టికి తీసుకువచ్చారు. దాతలు ముందుకు రావాలి ఈ కష్ట కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, సామాజిక సేవకుడిగా పులి రాజశేఖర్ గారు ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తల్లిదండ్రులు లేని విద్యార్థులు, ఒంటరి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. పులి రాజశేఖర్ గారి విజ్ఞప్తి ప్రస్తుతం చలి పులిని తట్టుకోవడానికి వీరికి కేవలం దుప్పట్లు మాత్రమే రక్షణ. దాతలు మంచి మనసుతో ముందుకు వచ్చి, మానవతా దృక్పథంతో ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేసి ఈ నిరుపేదలను ఆదుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను దాతలు తమ వంతు సహాయంగా దుప్పట్లు అందించి, ఈ 130 మంది నిస్సహాయులకు వెచ్చదనాన్ని ఇవ్వాలని పులి రాజశేఖర్ గారు విజ్ఞప్తి చేశారు.

## సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ శ్రేణులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ శ్రేణులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, పల్లా సుందర్ రాంరెడ్డిలు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశానుసారం గ్రామస్థాయిలో ప్రచారం మొదలుపెట్టాలని, అందులో భాగంగానే మండలంలోని పెద్దమడూర్ గ్రామంలో గులాబిజెండా ఎగిరే విధంగా బీఆర్ఎస్ శ్రేణులు పనిచేయాలన్నారు. పెద్దమడూర్ సర్పంచ్ కైవసం చేసుకుంటామని, ఏదైమైనా మనమందరం కలిసికట్టుగా పనిచేసి మన అభ్యర్థుల గెలుపును మాజీ మంత్రి దయాకర్ రావుకి కానుకగా ఇద్దామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశం, నాయకులు హనుమంతు, ఉమేష్, రాములు, గిరి, వెంకటేష్, పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎస్‌పి సంకీర్త్

**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలంలోని వెలిశాల,గర్మిళ్ళపల్లి క్లస్టర్‌లోని నామినేషన్ కేంద్రాలను సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను ఆదివారం భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ పరిశీలించారు.స్థానిక ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతలు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.మండలంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా మండలంలోని ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు భయభ్రంతులకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సంపూర్ణ భద్రత వాతావరణం కల్పించడంలో పోలిస్ శాఖ కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సిఐ దగ్గు మల్లేష్,ఎస్సై సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్థ వార్షిక సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ వరంగల్ యొక్క అర్థ వార్షిక సర్వసభ్య సమావేశం చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అధ్యక్షతన వరంగల్‌లోని అండర్ బ్రిడ్జి రోడ్డు ముందర భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ వాటాదారులందరిని ఆహ్వానిస్తూ బ్యాంక్ యొక్క అభివృద్ధిని తెలిపారు. ప్రస్తుతం బ్యాంక్ 414 కోట్ల వ్యాపారంతో దిగ్విజయంగా బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తుందని తెలిపారు. బ్యాంక్ యొక్క వ్యాపార విస్తీర్ణాన్ని పెంచుతూ సభ్యులు రిజిస్టర్ బై నెంబర్ 2 సవరించుటకు తాము ఆమోదం ఏకగ్రీవంగా తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి బ్యాంక్ పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ తోట జగన్నాథం, డైరెక్టర్లు చకిల ఉపేందర్, మంద స్వప్న శ్రీనివాస్, బానోతు సీతా మహాలక్ష్మి , శంకర్ నాయక్, ఏవి సత్యమోహన్, వడ్నాల సదానందం, నీలం మల్లేశం, మహమ్మద్ సర్వర్ పాషా, పత్తి కృష్ణ, పొన్న హరినాథ్, డైరెక్టర్లు, కోఆపరేటివ్ ఆఫీసర్‌లు అన్నమనేని జగన్ మోహన్ రావు, బ్యాంక్ సిఈఓ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ సైబర్ డే

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలోని బాలాజీ టెక్నో స్కూల్ (సీబీఎస్ఈ )లో ఘనంగా నేషనల్ సైబర్ డే ను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ టెక్నో స్కూల్( సీబీఎస్ఈ) ప్రిన్సిపాల్ పి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో జాతీయ సైబర్ సెక్యూరిటీ అవగాహన నెల (ఎన్‌సిఎస్ఏఎం) పాటిస్తారని, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, డిజిటల్ ప్రపంచంలో తమను తాము రక్షించుకోవడానికి సహాయం చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ ప్రచారానికి సైబర్ జాగృత్ భారత్ (సైబర్ సురక్షిత భారతదేశం) వంటి ఇతివృత్తాలను ఉపయోగిస్తారు. సైబర్ నేరాల పట్ల ప్రజలలో అవగాహన పెంచడం, సురక్షితమైన డిజిటల్ అభ్యాసాలు, ఆన్‌లైన్‌లో సురక్షితంగా ఎలా ఉండాలో ప్రజలకు నేర్పించడం,సైబర్ భద్రతను ప్రోత్సహించడం, సైబర్ స్పేస్ భద్రత, స్థితిస్థాపకతను మెరుగుపరచడం మొదలైనవి, నేషనల్ సైబర్ డే యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. అనవసరమైనటు వంటి లింకులు ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు ఇతరులకు చెప్పకూడదని తెలియజేశారు. అనంతరం ఎన్‌సిసి పదవ బెటాలియన్ థర్డ్ ఆఫీసర్ ఎండి రియాజుద్దీన్ ఆధ్వర్యంలో నేషనల్ సైబర్ డే విషయంపై విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాడెట్లు చార్టులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాడెట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## బిసిల రాజకీయ యుద్ధభేరి సభకు తరలి వెళ్లిన బిసి శ్రేణులు

**ప్రజాపక్షం/నర్సంపేట :** హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద బిసి జేఏసి రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగే బిసిల రాజకీయ యుద్ధభేరి సభకు బిసి జేఏసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల నుండి ప్రత్యేక వాహనాలలో 60 మంది బిసి నాయకులు, మహిళలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు కడారి సురేష్ యాదవ్, మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, బర్ల యాకయ్య, మారపాక రమేష్ ముదిరాజ్, కొలిపాక సుధాకర్, మంచోజు సత్యనారాయణ, శీరంశెట్టి రాజేందర్, మద్దెల కొమురయ్య యాదవ్, చెన్నూరి స్వామి ముదిరాజ్, మరాటి కట్టయ్య, ఉప్పరి స్వామి ముదిరాజ్, అమ్మ రమేష్, నిమ్మనబోయిన ప్రభాకర్ ముదిరాజ్, అఖిల్, వెంగళ సరోజన, దూదిమట్ల కొమురు మల్లు, చుంచు స్వరూప, బయ్య స్వర్ణ, మాటేటి శైలజ, అంకాల సుజాత, నాగెల్లి సులోచన, శారద, స్పందనలతో పాటు బిసి సంఘం నాయకులు తరలివెళ్లారు.



## కబడ్డీ పోటీలలో విజయం సాధించాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఖిలా వరంగల్ మండలంలోని మున్నూరు కాపు సంఘం ఫంక్షన్‌హాల్‌లో వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలికల కబడ్డీ జట్టు శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్, హన్మకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్, హన్మకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, శిక్షణ శిభిరం ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌లో వరంగల్ జిల్లా బాలికల జట్టు సమిష్టి కృష్టితో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఇన్ని వసతులు కల్పించిన మున్నూరు కాపు సంఘాన్ని హృదయపూర్వకంగా అభినందించారు. విశిష్ట అతిథులుగా విచ్చేసిన మున్నూరు కాపు పరపతి సంఘం(ఎంకె) అధ్యక్షులు తోట రమేష్, కార్యదర్శి లక్కాకుల శ్యామ్, వైస్ ప్రెసిడెంట్ బొల్లం ప్రతాప్, కోశాధికారి బండి మోహన్‌లు క్రీడాకారులకు మ్యాట్ షూస్, షార్ట్స్ అందించి వారు మాట్లాడుతూ భవిష్యత్తులో సబ్ జూనియర్, జూనియర్, కబడ్డీ జట్లకు మున్నూరు కాపు సంఘ భవనంలో భోజన వసతితో పాటు అన్ని వసతులు కల్పిస్తుందని వారు అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రామ్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా ఖాన్‌లు మాట్లాడుతూ డిసెంబర్ 2, 3, 4 తేదీలలో 51వ జూనియర్ తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు నల్గొండ జిల్లాలోని హాలియాలో జరిగే టోర్నమెంట్‌లో బాలబాలికల జట్లు పాల్గొంటాయని వారు తెలిపారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్‌రెడ్డి రామ్‌రెడ్డి క్రీడా దుస్తులను, భోజన వసతి అందించారు. బాలికల కబడ్డీ శిక్షణ శిభిరం ముగింపు కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన హన్మకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి ఆకుల సారంగపాణి, అడ్వైజర్ బిన్నీ లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ కక్కెర్ల మల్లికార్జున్, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, కబడ్డీ క్యాంప్ ఇన్‌చార్జి మీర్జా ఇనాయతుల్లా బేగ్ అత్తర్, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు శ్రీకాంత్, శ్రవణ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అంతర్గాం, పాలకుర్తిల్లో నామినేషన్ దాఖలు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నియోజకవర్గం అంతర్గాం, పాలకుర్తి మండలాల్లోని గ్రామాల్లో సర్పంచి, వార్డు పదవులకు మొదటిరోజు ఆదివారం నామినేషన్లు దాఖలు అయ్యాయి. అంతర్గాంలో 15 సర్పంచి, 132 వార్డు సభ్యులు, పాలకుర్తిలో 16 సర్పంచి, 156 వార్డు సభ్యుల పదవులకు రెండొ విడత ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు అంతర్గాం మండలంలో సర్పంచి పదవికి 12, వార్డు పదవులకు 15, పాలకుర్తి మండలంలో సర్పంచి పదవికి 32, వార్డు పదవులకు 44 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అంతర్గాం టిటిఎస్ గ్రామంలో సర్పంచి పదవికి ఇండిబెల్లి రామకృష్ణ( విజయ్), అంగోతు రవి నాయక్, మూర్మూర్ సర్పంచి పదవికి మగ్గిడి ఉమాదేవి సాగర్‌లు నామినేషన్లు దాఖలు చేశారు. అంతర్గాంలో ఎన్నికల అధికారి వేముల సుమలత, పాలకుర్తిలో ఎన్నికల అధికారులు ఆయా నామినేషన్ దాఖలు కేంద్రాలను పరిశీలించారు.

## తాన అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రపంచ సాహిత్య వేదిక ప్రతిష్టాత్మకంగా నవంబర్ 30 ఆదివారం నాడు నిర్వహించిన అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనంలో పద్య రచన విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేట విద్యార్థులు నేవూరి మీనాక్షి(10వతరగతి), పసునూరి దివ్యజ్యోతి(8వ తరగతి) ఎంపికై పాల్గొనడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహరచారి, తెలుగు భాషోపాధ్యాయులు నర్ర అంజన్ రెడ్డి తెలిపారు. 13 గంటల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 101 మంది తెలుగు విద్యార్థులు, యూనివర్సిటీల విద్యార్థులు, సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు, ప్రఖ్యాత బాల సాహితీ వేత్తలు పాల్గొన్న కార్యక్రమంలో తమ విద్యార్థులు పద్య రచన విభాగంలో ఎంపిక అవ్వడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## బెట్టింగ్ నిర్వాహకుడిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో ఆదివారం జరుగుతున్న శ్రీ మల్లికార్జున స్వామి (దొంగ మల్లన్న)జాతర ఉత్సవాల సందర్భంగా జాతరలో ఒక వ్యక్తి బెట్టింగ్ టోకెన్స్ ద్వారా గ్యాంబ్లింగ్ (అందర్ బహార్) ఆట నిర్వహిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో దాడి చేసి నిందితుడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి రూ .4వేల రూపాయలు నగదు మూడు బెట్టింగ్ టోకెన్స్ స్వాధీన పరుచుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డికి తెలిపారు.

## సల్లంగా చూడు.. దొంగ మల్లన్న స్వామి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** సల్లంగా చూడు దొంగ మల్లన్న స్వామి అంటూ భక్తుల శరణు ఘోషలతో ఆలయ పరిసర ప్రదేశాలు ప్రతిధ్వనించాయి.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో జరుగుతున్న శ్రీ మల్లికార్జున స్వామి (దొంగ మల్లన్న )జాతర ఉత్సవాలు భాగంగా ఆదివారం ,జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం ,వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అశేష భక్తజనంతో జాతర పరిసర ప్రదేశాలు కిక్కిరిసిపోయాయి.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేక పుష్పాలంకరణ చేసి పూజలు నిర్వహించారు .భక్తులు బెల్లం పానకంతో వండిన బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి తమ ఇష్ట దైవానికి బోనాలు సమర్పించినారు .అనంతరం క్యూ లైన్ లో వెళ్లి గర్భగుడి లోని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు .ఒగ్గు పూజారులతో పట్నాలు వేయించి ముక్కులు చెల్లించుకున్నారు .ఆదివారం జాతర సందర్భంగా సుమారు 45 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా వివిధ సేవ టికెట్ల ద్వారా రూ .ఒక లక్ష నాలుగు వేల ఐదు వందల నలభై ,రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఈవో విక్రమ్ ,ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య పేర్కొన్నారు.దర్శన సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిఐ రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై లు కృష్ణ సాగర్ రెడ్డి , ఉదయ్ కుమార్ ,మహేష్ ,సతీష్ ,సుప్రియ ,సిసిఎస్ ఎస్సై రవీందర్ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ,వైద్య సిబ్బంది ,అగ్నిమాపక సిబ్బంది ,విద్యుత్ శాఖ ,దేవాదాయ శాఖ సిబ్బంది పెడి వెల్లి నర్సయ్య, రాజేందర్ ,ఆది కేశవ్ ,గంగాధర్ ,గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

